2024 INSC 158 నివేదించదగినది

భారత సుప్రీం కోర్టు

క్రిమినల్ అప్పీలు అధికార పరిధి

క్రిమినల్ అప్పీల్ నెంబరు(లు). 1610/2023

మహమ్మద్ ఖలీద్ మరియు మరొకరు .....అప్పీలుదారు(లు)

వర్సస్

తెలంగాణ రాష్ట్రం .....ప్రతివాది(లు)

క్రిమినల్ అప్పీల్ నెంబరు(లు) 1611/2023

తీర్పు

మెహతా, న్యాయమూర్తి.

1. 2010 నాటి సెషన్స్ కేసు నెం .563 లో హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి (ఇకపై 'విచారణ కోర్టు' గా సూచింపబడుతుంది) 2011 మే 30 నాటి తీర్పును వ్యతిరేకిస్తూ అప్పీలుదారులు దాఖలు చేసిన క్రిమినల్ అప్పీలు నెం. 594/2011 ను తిరస్కరిస్తూ హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు నవంబర్ 10, 2022 తేదీన ఇచ్చిన తుది ఆక్షేపిత తీర్పును ఈ అప్పీళ్లు లో తప్పుపడుతున్నారు

2. పైన పేర్కొన్న తీర్పు ద్వారా, నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ చట్టం, 1985 (ఇకపై ఇది 'NDPS చట్టము' గా సూచించబడుతుంది) లోని సెక్షన్ 20(b)(ii)(c) తో పాటు చదవబడిన సెక్షన్ 8(c) కింద శిక్షార్హమైన నేరానికి అప్పీలుదారులను దోషులుగా నిర్ధారించిన విచారణ న్యాయస్థానం, ప్రతి ఒక్కరికీ పదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1,00,000 చొప్పున జరిమానా విధించింది, చెల్లించనియెడల, ఆరు నెలల పాటు సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.

3. హైకోర్టు ముందు అప్పీల్ నడుస్తూ ఉన్న సమయంలో,–A1 (మహ్మద్ ఇషాక్ అన్సారీ)మరణించి, అందువల్ల, హైకోర్టు ముందు అతని విచారణలు నిలిపివేయబడ్డాయి.

4. సౌలభ్యం కోసం నిందితులను ఈ విధంగా సూచిస్తాము A-1(మహ్మద్ ఇషాక్ అన్సారీ)(మరణించిన), A-2 (S. A. షఫిఉల్లా), A-3(మహ్మద్ ఖలీద్) మరియు A-4(మహ్మద్ అఫ్సర్).

<u>సంక్షిప్త వాస్తవాలు :</u>

5. పడమర విభాగపు టాస్క్ ఫోర్స్ యందు పోలీస్ ఇన్స్పెక్టర్ (PW-1), Mr. M. శ్రీనివాసరావు(ఇకపై 'ఇన్స్పెక్టర్ PW-1'గా సూచింపబడతాడు) మే8, 2009 తేదీన ఇద్దరు వ్యక్తులు 'టొయోటా క్వాలిస్' వాహనంలో సంగారెడ్డి నుండి హైదరాబాదుకు గంజాయిని రవాణా చేయడం గురించి విశ్వసనీయ సమాచారం అందుకున్నట్లు పేర్కొన్నారు. PW1 తన ముగ్గురు ఉన్నతాధికారులకు సమాచారం అందించి అనుమతి పొందిన తర్వాత ఇద్దరు పంచులు షరీఫ్ షా, మిథున్ జానాలను పంచులుగా చేర్చి తన బృందంతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లారు. ఇన్స్పెక్టర్ PW1 మరియు బృంద సభ్యులు సమయం15:00 గంటలకు గెలాక్సీ థియేటర్ సమీపంలో AP 09 AL 6323 రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన టయోటా క్వాలిస్ వాహనాన్ని అడ్డుకున్నారు. వాహనంలో A-1మరియు A-2 ఉన్నట్లు గుర్తించారు. ఇన్స్పెక్టర్ PW-1 వారికి NDPS చట్టంలోని సెక్షన్ 50 కింద నోటీసు జారీ చేశారు. నిందితుడి అభ్యర్థన మేరకు, విచారణలో సహకరించడానికి గెజిటెడ్ అధికారి, అనగా ఇన్స్పెక్టర్ PW-4 (V.శ్యాంబాబు) ను ఘటనా స్థలానికి పిలవడమైనది. సోదా చర్యలలో పాల్గొన్న PW-4 (V.శ్యాంబాబు) ద్వారా NDPS చట్టంలోని సెక్షన్ 50 కింద నిందితులకు మళ్లీ నోటీసు ఇవ్వబడింది మరియు వాహనంలో పడి ఉన్న 80 కిలోల బరువుగల మూడు కట్టల గంజాయిని ఇన్స్పెక్టర్ PW-1 మరియు పంచనామా సాక్ష్యులు సమక్షంలో స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

6. A-1మరియు A-2 లను అరెస్టు చేసి సంఘటనా స్థలంలో విచారించారు. ప్రతి కట్ట నుండి సుమారు 50 గ్రాముల బరువున్న మూడు నమూనాలను సేకరించారు మరియు మిగిలిన స్వాధీనపరచుకున్న(ముద్దమల్) గంజాయిని ఒప్పుకోలు మరియు స్వాధీన పంచనామా(ఎక్సిబిట్ P-3) ద్వారా స్వాధీనం చేసుకున్నారు. నమూనాలో ఒక భాగాన్ని A-1మరియు A-2 లకు అప్పగించారు.

7. ఇన్స్పెక్టర్ PW-1 స్వాధీనం చేసుకున్న వస్తువులతో పాటు నిందితులను తదుపరి చర్య కొరకు LW-10 (G. నరేష్ కుమార్, పోలీసు సబ్ ఇన్స్పెక్టరు, గోల్కొండ పోలీసు స్టేషను) (ఇకపై 'సబ్ ఇన్స్పెక్టర్ LW-10' అని పిలువబడుతారు) కు అప్పగించారు. ఆ చర్యల ఆధారంగా, గోల్కొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు నమోదైంది మరియు క్రిమినల్ కేసు నెం.181/2009 నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడినది.

8. స్వాధీనం చేసుకున్న నిషేధితమైనదానినుండి సేకరించిన నమూనాలో ఒక భాగాన్ని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (FSL) కి పంపారు, అక్కడ నుండి NDPS చట్టంలోని సెక్షన్ 2(b) కింద నిర్వచించిన విధంగా నమూనాను గంజాయి అని నిర్ధారిస్తూ ఒక నివేదిక (ఎగ్జిబిట్ పి-11) అందినది. కారులో ఉన్న A-1 మరియు A-2 అనే ఇద్దరు వ్యక్తుల నేరాంగీకారం/విచారణ ఆధారంగా దర్యాప్తు అధికారి (PW-5 K. చంద్రశేకర్ రెడ్డి) (ఇకపై 'దర్యాప్తు అధికారి PW-5' గా సూచించబడతారు) నిందితులు A-3 మరియు A-4 లను అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు ముగిసిన తరువాత, నలుగురు నిందితులకు వ్యతిరేకంగా విచారణ న్యాయస్థానంలో చార్జిషీటు దాఖలు చేయబడినది.

9. NDPS చట్టంలోని సెక్షన్ 20 (b)(ii)(c) తో కలిపి చదవబడిన సెక్షన్ 8 కింద శిక్షార్హమైన నేరానికి అభియోగాలు మోపబడిన తరువాత, నిందితులు నేరాన్ని అంగీకరించలేదు మరియు విచారణను కోరుకున్నారు. ప్రాసిక్యూషన్ ఐదుగురు సాక్షులను విచారించి, ఈ క్రింది పట్టిక ప్రకారం తన కేసును నిరూపించడానికి 13 పత్రాలను ప్రదర్శించినారు.

| | |
|---|---|
| PW1 | M. శ్రీనివాసరావు, ఫిర్యాదుదారు మరియు దర్యాప్తు అధికారి |
| PW2 | మొహమ్మద్ ఇల్లియాస్ అక్బర్,పంచనామా సాక్షి |
| PW3 | Sk. షంషుద్దీన్ అహ్మద్, పంచనామా చేయు వ్యక్తి |
| PW4 | V.శ్యాంబాబు, గెజిటెడ్ అధికారి |
| PW5 | K. చంద్రశేఖర్ రెడ్డి, దర్యాప్తు అధికారి |

| | |
|---|---|
| Ex. P1 | నిందితులకు నోటీసులు |
| Ex. P2 | ఫిర్యాదు |
| Ex. P3 | A1 మరియు A2 యొక్క నేరాంగీకార మరియు స్వాధీన పంచనామా |
| Ex. P4 | (2) ఛాయాచిత్రాల సమూహం |
| Ex. P5 | A3 యొక్క పంచనామాపై PW2 యొక్క సంతకం |
| Ex. P6 | A4 యొక్క పంచనామాపై PW2 యొక్క సంతకం |
| Ex. P7 | A3 యొక్క పంచనామాపై PW3 యొక్క సంతకం |
| Ex. P8 | A4 యొక్క పంచనామాపై PW3 యొక్క సంతకం |
| Ex. P9 | 1 మరియు 2 వ నెంబరు గల నిందితులకు నోటీసు |
| Ex. P10 | ప్రథమ సమాచార నివేదిక |

| | |
|---|---|
| Ex. P11 | FSL నివేదిక |
| Ex. P12 | A3 యొక్క స్వాధీన పంచనామా |
| Ex. P13 | A4 యొక్క స్వాధీన పంచనామా |

10. నిందితులు, క్రిమినల్ ప్రక్రియస్మృతి 1973లో సెక్షన్ 313 కింద ప్రశ్నించబడిన తరువాత ప్రాసిక్యూషన్ ఆరోపణలను ఖండించారు, అయితే ప్రతివాదములో ఎటువంటి సాక్ష్యాన్ని చూపించకూడదని ఎంచుకున్నారు. విచారణ న్యాయస్థానం మే 30 ,2011 నాడు తన తీర్పు ద్వారా పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం నిందితుడిని దోషిగా నిర్ధారించి శిక్ష విధించింది.

11. వారి దోషిత్వ నిర్ధారణ మరియు విచారణ న్యాయస్థానం ఇచ్చిన శిక్ష వలన బాధపడిన నిందితులు హైదరాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో సెక్షన్ 374 (2) CrPC కింద అప్పీలుకు దాఖలు చేయగా, అది నవంబరు 10, 2022 నాడు ఇచ్చిన తీర్పు ద్వారా తిరస్కరించబడింది.

12. విచారణ న్యాయస్థానం నమోదు చేసిన నేరారోపణ మరియు నిందితులకు విధించిన శిక్షలను ధృవీకరిస్తూ హైకోర్టు నవంబరు 10, 2022 తేదీన ఇచ్చిన ఆక్షేపిత తీర్పును ప్రతిహతము చేయుటకు A-3, A-4 లు క్రిమినల్ అప్పీలు నంబర్ 1610/2023 ను మరియు A-2 క్రిమినల్ అప్పీలు నంబర్ 1611/2023 ను దాఖలు చేశారు.

**ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పీలుదారుల తరపున సమర్పణలు :**

13. A-2 (S.A. షఫిఉల్లా) కు ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవ న్యాయవాది, ఆక్షేపిత తీర్పును ప్రతిహతము చేయుటకు మరియు నిందితుడిని నిర్దోషిగా ప్రకటించమని కోరుతూ ఈ క్రింది నివేదనలను ముందుకు తెచ్చారు:-

(i) సోదా మరియు జప్తుతో సంబంధం ఉన్న స్వతంత్ర పంచనామా సాక్షులను సాక్ష్యంగా పరిశీలించలేదని, అందువల్ల మొత్తం సోదా మరియు జప్తు ప్రక్రియ అనుమానాస్పదంగా మారి బాలహీనపడుతుంది;

(ii) పచ్చి మిరపకాయలు కూడా ఉన్న మూడు సంచుల నుండి నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అంగీకరించబడింది. అయితే, స్వాధీనం చేసుకున్న అధికారి మిరపకాయలను మరియు ఆరోపించిన నిషిద్ధ వస్తువులను వేరు చేయడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదు,

అందువల్ల స్వాధీనం చేసుకున్న నిషేధిత గంజాయి వాణిజ్య పరిమాణం పరిధిలోకి వస్తుందని ఏ స్థాయిలోనూ ఖచ్చితంగా చెప్పలేము;

(iii) NDPS చట్టంలోని సెక్షన్ 52A యొక్క అవసరాలను నెరవేర్చడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని, ఎందుకంటే, మేజిస్ట్రేట్ ముందు ఎలాంటి నమూనా ప్రక్రియ చేపట్టబడలేదని పేర్కొంది;

(iv) జప్తు చేయు అధికారి (ఇన్స్పెక్టర్ PW-1) మొత్తం మూడు నమూనాలను (ప్రతి గంజాయి కట్ట నుండి ఒకటి) సేకరించి నమూనాలో ఒక భాగాన్ని నిందితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. అయితే, FSL లో పదార్థాలు అందుకున్నప్పుడు, మూడు వేర్వేరు నమూనా మూటలు కనుగొనబడ్డాయి, అవి పరీక్షించినప్పుడు 'గంజాయి మొక్క (కనబీస్ సాటివా)' ఉనికిని ఇచ్చాయి. దర్యాప్తు అధికారి వద్ద కేవలం రెండు నమూనాలు మాత్రమే మిగిలి ఉన్నాయని, అందువల్ల స్వాధీనం సమయంలో జప్తు అధికారి (ఇన్స్పెక్టర్ PW-1) సేకరించిన నమూనాల పవిత్రతకు సంబంధించి తీవ్రమైన వైరుధ్యం మరియు సందేహం ఉందని సమర్పించబడింది.

(v) సబ్ ఇన్స్పెక్టర్ LW-10 మూడు గంజాయి నమూనాలను సేకరించి, ఆ నమూనా ప్యాకెట్లను సాక్షికి అందజేసినట్లు PW-5 పేర్కొన్న సాక్ష్యాధారాలపై కూడా కోర్టు దృష్టిసారించింది. అయితే, జప్తు చేసుకున్న అధికారి (ఇన్స్పెక్టర్ PW-1) సాక్ష్యం ద్వారా ఆ వాస్తవం విరుద్ధంగా ఉంది, అతను నిషేధితమైన వాటి (గంజాయి యొక్క మూడు కట్టలు) నుండి మూడు నమూనాలను సేకరించి, సరైన అంగీకారంతో ఒకదాన్ని నిందితులకి అప్పగించానని పేర్కొన్నాడు. అందువల్ల, నమూనా విధానం పూర్తిగా లోపభూయిష్టంగా ఉన్నందున FSL నివేదిక చట్టం దృష్టిలో నిజాయితీ కలిగిలేదని, గౌరవ న్యాయవాది పేర్కొన్నారు;

(vi) A-1 (మహ్మద్ ఇషాక్ అన్సారి), A-2 (S.A. షఫిఉల్లా) ల ఆధీనములో ఉన్న 'టొయోటా క్వాలిస్' వాహనం నుండి మూడు కట్టలు/ప్యాకెట్ల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి, అయితే దర్యాప్తు అధికారి PW-5 సాక్షి బోనులో హాజరైనప్పుడు, అతను నిషేధిత పదార్థం మూటకట్టబడిన ఏడు ప్యాకెట్లను ప్రవేశపెట్టాడు. ఈ ప్యాకెట్లపై ఎటువంటి ముద్రలు లేదా ఆనవాలుగల గుర్తులు, అంటే నిందితులు మరియు

పంచుల సంతకము లేవు. దీంతో ఘటనా స్థలంలో జప్తు చేసుకున్న నిజముగా స్వాధీనపరుచుకున్నదానిని కోర్టులో ప్రవేశపెట్టి ప్రదర్శించలేదని స్పష్టమవుతోంది;

(vii) నమూనా ప్యాకెట్లను దర్యాప్తు అధికారి PW-5 కు అందజేసినట్టుగా ఆరోపించబడుతున్న సబ్ ఇన్స్పెక్టర్ LW-10 ను సాక్ష్యముగా విచారించలేదు. అంతేకాకుండా, నమూనాలను FSL కు పంపిన వాహకుడైన కానిస్టేబుల్ను కూడా ప్రాసిక్యూషన్ విచారించలేదు;

(viii) పోలీసు స్టేషన్లో నమూనాలను జమ చేయడానికి మరియు వాటిని SFL కు చెరవేయడానికి సంబంధించిన ఏ పత్రమూ రికార్డులో ప్రదర్శించబడలేదు. రెండు నెలలకు పైగా తీవ్ర జాప్యం తరువాత నమూనాలను SFL కు పంపారు, అందువల్ల, అవసరమైన సంభందిత సాక్ష్యం లేనందున SFL నివేదికను సాక్ష్యంగా చదవలేము.

14. స్వాధీనం చేసుకున్న సమయంలో నిందితులు సంఘటనా స్థలంలో లేరని A-3, A-4 తరఫు న్యాయవాది విన్నవించారు. A-1 మరియు A-2 యొక్క విచారణ ఒప్పుదల స్టేట్మెంట్ ఆధారంగా మే 30, 2009 తేదీన వారిని అరెస్టు చేశారు మరియు NDPS చట్టంలోని సెక్షన్ 20 (b)(ii)(c) తో పాటు చదవబడిన సెక్షన్ 8 కింద నేరానికి పాల్పడినట్లు అభియోగాలు మోపారు. ఆ ఇద్దరు నిందితుల వద్ద నుంచి నిషేధిత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రాసిక్యూషన్ ఎప్పుడూ కేసును ముందుకు తీసుకురాలేదు కాబట్టి, NDPS చట్టంలోని సెక్షన్ 20 (b)(2)(c) తో పాటు చదవబడిన సెక్షన్ 8 కింద నేరానికి వారికి శిక్ష విధించడం చట్టవిరుద్ధం మరియు రికార్డుల పరంగా అస్థిరమైనది.

<u>రాష్ట్రం తరపున వాదనలు :</u>

15. దానికి విరుద్ధంగా, రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తున్న గౌరవ న్యాయవాది, పిటిషనర్ల తరఫున గౌరవ న్యాయవాది ముందుకు తెచ్చిన సమర్పణలను బలంగా మరియు తీవ్రంగా వ్యతిరేకించారు. రెండు న్యాయస్థానాలు, అంటే విచారణ న్యాయస్థానం మరియు హైకోర్టు, అప్పీలుదారులను దోషిగా నిర్ధారించడానికి మరియు వారి నేరారోపణను ధృవీకరించడానికి వాస్తవాల గురించి ఒకేరకమైన నిర్ణయాలను నమోదు చేశాయని, అందువల్ల, ఈ న్యాయస్థానం భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 136 కింద అధికార పరిధిని వినియోగించుకుని వాస్తవాల యొక్క అటువంటి ఏకీకృత నిర్ణయాలలో జోక్యం చేసుకోవడంలో తొందరపటు లేకుండా వ్యవహరించాలని ఆయన కోరారు. అందువల్ల అప్పీళ్లను కొట్టివేయాలని ఆయన కోర్టును ప్రార్థించాడు.

చర్చ మరియు తీర్మానం :

16. బార్ నుండి ముందుకు వచ్చిన సమర్పణలను మేము ఆలోచనాత్మకంగా పరిశీలించాము మరియు ఆక్షేపిత తీర్పు మరియు రికార్డులో అందుబాటులో ఉన్న సాక్ష్యాలను పరిశీలించాము.

17. ప్రాసిక్యూషన్ సాక్ష్యాలను చర్చించే ముందు, ప్రాసిక్యూషన్ అభియోగం చేసిన కేసు, రవాణాచేస్తున్న సమయంలో ఆపివేసిన వాహనం నుండి మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడానికి సంబంధించినదని మేము గమనించాలనుకుంటున్నాము. అందువల్ల, సోదా మరియు స్వాధీన ప్రక్రియ NDPS చట్టంలోని సెక్షన్ 49 తో చదవబడిన సెక్షన్ 43 ద్వారా నిర్వహించబడుతుంది, అవి క్రింద విధంగా పునరుద్ఘాటించబడ్డాయి:-

**"43. బహిరంగ ప్రదేశంలో స్వాధీనం మరియు అరెస్టు అధికారం.**——సెక్షన్ 42 లో పేర్కొన్న ఏదైనా శాఖలోని ఏ అధికారి అయినా–

(a) ఈ చట్టం కింద శిక్షార్హమైన నేరం జరిగిందని అతను విశ్వసించటానికి కారణం ఉన్న ఏదైనా బహిరంగ ప్రదేశంలో లేదా రవాణాలో ఏదైనా మాదకద్రవ్యాలు లేదా సైకోట్రోపిక్ పదార్థం లేదా నియంత్రిత పదార్థాన్ని స్వాధీనం చేసుకొనుట మరియు అటువంటి మాదకద్రవ్యం లేదా పదార్థంతో పాటు, ఈ చట్టం కింద జప్తు చేయదగిన ఏదైనా జంతువు లేదా రవాణా లేదా వస్తువు, ఈ చట్టం కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడినట్లు అతను విశ్వసించటానికి కారణం ఉన్న ఏదైనా పత్రం లేదా ఇతర వస్తువు లేదా ఈ చట్టం యొక్క అధ్యాయం V-A కింద జప్తు లేదా స్తంభింపజేయడానికి లేదా జప్తు చేయడానికి బాధ్యత వహించే ఏదైనా చట్టవిరుద్ధంగా సంపాదించిన ఆస్తిని కలిగి ఉన్నట్లు రుజువులను అందించే ఏదైనా పత్రం లేదా ఇతర వస్తువును స్వాధీనం చేసుకోవచ్చు.

(b) ఈ చట్టం కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడినట్లు అతను నమ్మడానికి కారణం ఉన్న ఏ వ్యక్తిని అయినా నిర్బంధించి, శోధించుట మరియు అటువంటి వ్యక్తి తన వద్ద ఏదైనా మాదకద్రవ్యాలు లేదా సైకోట్రోపిక్ పదార్థం లేదా నియంత్రిత పదార్థం కలిగి ఉంటే మరియు అలాంటి స్వాధీనం అతని వద్ద చట్టవిరుద్ధమని అనిపిస్తే, అతన్ని మరియు అతని తోడుగాఉన్న ఇతర వ్యక్తిని అరెస్టు చేయవచ్చును.

వివరణ.-ఈ సెక్షన్ దృష్ట్యా , "బహిరంగ ప్రదేశం" అనే వ్యక్తీకరణలో ప్రజల ఉపయోగం కోసం

ఉద్దేశించిన లేదా ప్రజలకు అందుబాటులో ఉండే ఏదైనా ప్రజా రవాణా, హోటల్, దుకాణం లేదా ఇతర ప్రదేశం ఉంటాయి.

**49. రవాణాను ఆపడానికి మరియు శోధించడానికి అధికారం.–** సెక్షన్ 42 కింద అధికారం కలిగిన ఏ అధికారి అయినా, ఈ చట్టం యొక్క ఏదైనా నిబంధన ఏ సమయంలోనైనా ఉల్లంఘించబడిందని లేదా ఉల్లంఘించబడుతుందని లేదా జరగబోతోందని అనుమానిస్తున్న ఏదైనా మాదకద్రవ్య లేదా సైకోట్రోపిక్ పదార్థం [లేదా నియంత్రిత పదార్థం] రవాణా కోసం ఏదైనా జంతువు లేదా రవాణా ఉపయోగించబడుతుందని లేదా ఉపయోగించబడుతుందని అనుమానించడానికి కారణం ఉంటే, అటువంటి జంతువును లేదా రవాణాను ఆపవచ్చు లేదా విమానం విషయంలో, దానిని దింపుటకు బలవంతం చేయవచ్చు మరియు–

(a) రవాణా లేదా దాని భాగాన్ని అన్వేషించుట మరియు శోదించుట;

(b) జంతువుపై లేదా రవాణాలో ఏదైనా వస్తువులను పరిశీలించి, శోధించుట;

(c) జంతువును లేదా రవాణాను ఆపడం అవసరమైనపుడు, అతను దానిని ఆపడానికి అన్ని చట్టబద్ధమైన మార్గాలను ఉపయోగించవచ్చు మరియు అటువంటి మార్గాలు విఫలమైనప్పుడు, జంతువు లేదా రవాణాపై కాల్పులు జరపవచ్చు."

18. ప్రాసిక్యూషన్ సాక్ష్యాల నుండి కొన్ని ముఖ్యమైన సారాంశాలను మనం ఇప్పుడు పరిశీలిస్తాము:–

(a) మే 8, 2009 తేదీగల ఫిర్యాదు(ఎక్సిబిట్ P–2)

"అప్పుడు నేను నిందితులైన A–1 వ్యక్తుల ఒప్పుకోలు మరియు స్వాధీనం పంచనామాను నమోదు చేసి, వారి నుండి గంజాయి ఉన్న మూడు కట్టలను స్వాధీనం చేసుకున్నాను. ఆ మూడు కట్టల బరువుతూచగా సుమారు 80 కిలోల గంజాయిగా కనిపించింది. స్వాధీనం చేసుకున్న గంజాయి నుండి మేము మూడు నమూనాలను తీసుకొని, ప్రతి నమూనా ప్యాకెటు యందు 50 గ్రాముల గంజాయి ఉండేలా S–1 మరియు S–3 గా ఆనవాలును ఉంచి మరియు పంచ చీటీలను జాతచేసాము. అలాగే మెరూన్ రంగు క్వాలిస్ వాహనం నెం. AP 09 AL 6323, ఇంజన్ నెం. 2L9722612, ఛాసిస్ నెం. LF50–104863512/01 ను నిందితుల నుండి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి నుండి S–1 నుండి S–3 అని గుర్తించబడిన 50 గ్రాముల గల మూడు నమూనాలను తీశారు, ఒక్కొక్కటి పాలిథిన్

కవర్లలో చుట్టివేసి, వాటికి పంచ చీటీలను జత చేశారు. ఆ నమూనాను నిందితులు మహ్మద్ ఇషాక్ అన్సారీ మరియు S.A. షఫిఉల్లాలకు ఇవ్వడమైనది."

(b) ఎక్సిబిట్ P-11(FSL నివేదిక)-

"ఆరు ముద్రలతో మూసివేయబడిన ఒక మూసివున్న వస్త్రం పార్శిల్ అందబడినది, అవి చెక్కుచెదరకుండా మరియు "Cr. నెం. 181/2009" అని లేబుల్ చేయబడిన నమూనా ముద్రతో సరిపోలుతూ, మూడు మూసిఉన్న పాలిథిన్ ప్యాకెట్లను కలిగి ఉన్న అట్ట పెట్టను కలిగి ఉంది, ఒక్కొక్కటి "S-1, S-2 మరియు S-3" అని లేబుల్ చేయబడింది, శ్రీ కె. నర్సిములు, PC 7770 ద్వారా 14/07/2009 తేదీన క్రింద వివరించబడింది."

(c)PW-1

"సుమారు 50 గ్రాముల బరువున్న మూడు నమూనాలను సేకరించి, సరైన అంగీకారంతో ఒక నమూనాను నిందితులకు ఇచ్చాను."

"M.O.I అనునది ఏడు సంచుల్లో మూటకట్టిన గంజాయి."

"ప్రస్తుతం M.O.I సంచులపై పంచనామా చీటీలు లేవు."

"కోర్టు ముందు జమ చేసిన సంచులపై ముద్రలు లేవన్నది నిజం. నేను, గంజాయి బరువు మాత్రమే తూకము చేసాను మరియు దాని బరువు 80 కిలోలు, కానీ నేను మిరపకాయల బరువు తూకము వేయలేదు. పంచనామాలో పేర్కొన్న విధంగా గంజాయి కట్టల మొత్తం బరువులో మిరపకాయల బరువు ఉంటుంది. నమూనాలను ముద్రణవేయడం గురించి నేను నా పంచనామాలో ప్రస్తావించలేదు. నేను ఏ కంటైనర్లలో నమూనాలను తీసుకున్నా , పంచనామాలో పేర్కొనలేదు."

"పంచనామా ప్రకారం నిందితులకు ఒక శాంపిల్ ఇచ్చారు. నేను 3 నమూనాలను తీసుకున్నాను మరియు వాటిలో ఒక నమూనాను నిందితులిద్దరికీ ఇచ్చాను మరియు రెండు నమూనాలను నేను పోలీస్ స్టేషన్లో అప్పగించాను."

(d) PW-4

"PW1 సుమారు 80 కిలోల బరువున్న 3 గంజాయి కట్టలను స్వాధీనం చేసుకున్నారు మరియు కట్టల నుండి 50 గ్రాముల నమూనాలను సేకరించారు."

(e) PW-5

"మొదట నిందితుల నుండి మూడు కట్టల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు మరియు గంజాయి ఎండిపోయి ధూళిగా మారడంతో, సంచుల రంధ్రాల కారణంగా అది బయటకు వస్తోంది, అందువల్ల మేము గంజాయిని 7 కొత్త సంచుల్లోకి బదిలీ చేసాము, అది ఇప్పటికే M.O. 1 గా గుర్తించబడింది."

"గంజాయి యొక్క మూడు నమూనాలను LW 10 తీసుకొని మరియు నమూనాలను నాకు అప్పగించబడినవి. మేము మూడు నమూనాలను A.C.P. ద్వారా FSL కు పంపి, F.S.L. నివేదిక Ex. P.11 ను సమర్పించాము."

"8.5.2009 తేదీన నమూనాలు సేకరించి 7.7.2009 తేదీన అంటే రెండు నెలల తర్వాత FSL కు పంపించారు. నమూనాను కోర్టులో జమ చేయలేదు."

"మల్ఖానాలో పదార్థమును ఎక్కడ ఉంచారో చూపించడానికి నేను ఎటువంటి పత్రమును దాఖలు చేయలేదు. ఈ కేసులో నేను ఎలాంటి మాల్ఖానా రిజిస్టర్ ను సమర్పించలేదు. స్వాధీనం చేసుకున్న రెండు నెలల తర్వాత ఆ పదార్ధమును FSL కు పంపించారు. FSL రిపోర్టులో పంచ చీటీలు, ముద్రణలు, నమూనాల పరిమాణం గురించి వెల్లడించలేదు. కోర్టులో డిపాజిట్ చేసిన ఆస్తికి ఎలాంటి అధికారిక ముద్రలు లేవు."

"గంజాయి ఎండిపోయి దుమ్ముగా మారుతోందని తాను ఈ రోజు వరకు కోర్టుకు నివేదించలేదని, సురక్షిత సంరక్షణ కోసం వాటిని మూడు కట్టల నుంచి 7 బస్తాలకు మార్చానని చెప్పారు."

19. జప్తు అధికారి (ఇన్స్పెక్టర్ PW-1) మరియు ఒప్పుకోలు మరియు స్వాధీన పంచనామా (ఎగ్జిబిట్ P-3) యొక్క సాక్ష్యాలను పరిశీలిస్తే, గంజాయి మరియు పచ్చి మిరపకాయలు ఉన్న మూడు సంచుల నుండి నిషేధిత మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రాసిక్యూషన్ పేర్కొన్నట్లు తెలుస్తుంది. జప్తు అధికారి (ఇన్స్పెక్టర్ PW-1) మిరపకాయలను వేరు చేయడం ద్వారా నిషేధిత వస్తువుల ప్రత్యేక బరువును తూకము చేయుటకు ఎటువంటి ప్రయత్నం చేయలేదు. ముఖ్యంగా, గంజాయి కట్టలతో

మిరపకాయలు ఉండటం గురించి పంచనామా పూర్తిగా నిశ్శబ్దంగా ఉంటుంది. దీంతో స్వాధీనం చేసుకున్న గంజాయి బరువు 80 కిలోలు ఉంటుందని కచ్చితంగా చెప్పలేం. సంఘటనా స్థలంలో మూడు గంజాయి నమూనాలను సేకరించి ఒక నమూనాను నిందితులకు అందజేసినట్లు జప్తు అధికారి (ఇన్స్పెక్టర్ PW-1) తెలిపారు. అదే నిజమైతే, FSL కు పంపడానికి రెండు నమూనా ప్యాకెట్లు మాత్రమే మిగిలి ఉంటాయి. PW-1 యొక్క సాక్ష్యానికి విరుద్ధంగా, PW-5 మూడు గంజాయి నమూనాలను LW-10 తీసుకున్నారని, వారు దానిని అతనికి అప్పగించారని పేర్కొన్నారు. ఆ తరువాత, ఆ నమూనాలను ACP ద్వారా SFL కు పంపించి, SFL నివేదిక (ఎక్సిబిట్ P-11) అందుకున్నారు. PW-5 వాజ్ఞ్మూలము కోసం హాజరైనప్పుడు, అతను స్వాధీనపరచుకున్న గంజాయిని కోర్టులో హాజరుపరిచాడు మరియు జప్తు మెమో (ఎక్సిబిట్ P-3) లో సూచించిన మూడు సంచులకు బదులుగా ఏడు కొత్త సంచులలో మూతకట్టబడినట్లు కనిపించింది. స్వాధీనం చేసుకున్న గంజాయి కట్టలను కొత్త మూటలలో తిరిగి మూతకట్టునపుడు పోలీసు అధికారులు ఎటువంటి చర్యలు నిర్వహించలేదు లేదా మెమో తయారు చేయలేదు. స్వాధీన చర్యలలో పాల్గొన్న ఇద్దరు స్వతంత్ర పంచ సాక్షులు షరీఫ్ షా, మిథున్ జానాలను సాక్ష్యులుగా విచారించలేదు, వారిని ఎందుకు విచారించడం లేదని ప్రాసిక్యూషన్ వివరణ ఇవ్వలేదు.

21. PW-5 సాక్ష్యం ప్రకారం, గంజాయి యొక్క మూడు నమూనాలను తయారు చేసిన సబ్ ఇన్స్పెక్టర్ LW-10 ను సాక్ష్యంగా విచారించలేదు. దీనికి అదనంగా, స్వాధీనం చేసుకున్న సమయం నుండి FSL కు చేరుకునే వరకు నమూనాలను సురక్షితంగా ఉంచడం గురించి కోర్టును సంతృప్తి పరచడానికి ప్రాసిక్యూషన్ ఏ సాక్షిని విచారించలేదు లేదా ఏ పత్రాన్ని సమర్పించలేదు. పోలీస్ స్టేషన్ నుండి నమూనాలను సేకరించి FSL కు తీసుకెళ్లిన అధికారిని విచారణలో పరీక్షించలేదు. జప్తు అధికారి (ఇన్స్పెక్టర్ PW-1) సాక్ష్యంలో పేర్కొన్న భాగం నుండి, అతను మూడు నమూనాలలో ఒకదాన్ని నిందితుడికి అప్పగించాడని చాలా స్పష్టంగా తెలుస్తుంది. పంచనామాలో నమూనాలను ముద్రణవేయడం గురించి తాను ప్రస్తావించలేదని సాక్షి అంగీకరించాడు. PW-1 యొక్క సాక్ష్యానికి విరుద్ధంగా, PW-5 మూడు గంజాయి నమూనాలను సబ్ ఇన్స్పెక్టర్ LW-10 బయటకు తీసి, సాక్షికి అప్పగించారని, అతను దానిని SFL కు పంపడానికి ACP కి పంపించారని పేర్కొన్నాడు. అడ్డు పరీక్ష (క్రాస్ ఎక్సామినేషన్) లో, ఆ ఆస్తిని మాల్ఖానాలో ఉంచినట్లు చూపించడానికి తాను ఎటువంటి పత్రాన్ని దాఖలు చేయలేదని సాక్షి అంగీకరించాడు. మల్ఖానా రిజిస్టరును కోర్టులో హాజరుపరచలేదు. FSL నివేదిక (ఎక్సిబిట్ P-11) పంచనామా చీటీలు, ముద్రలు మరియు నమూనాలపై నిందితుల సంతకం గురించి వెల్లడించలేదు. కోర్టులో జమ చేసిన పదార్ధమునకు

(స్వాధీనము లో ఉన్న) ఎలాంటి అధికారిక ముద్రలు లేవు. అసలు మూడు ప్యాకెట్ల స్వాధీనపరచుకున్న గంజాయిని భద్రంగా ఉంచేందుకు ఏడు కొత్త బ్యాగులుగా మార్చేందుకు హైకోర్టు నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని సాక్షి అంగీకరించడమైనది. ప్రాసిక్యూషన్ కేసులో ఈ స్పష్టమైన లొసుగులు, స్వాధీనం చేసుకున్న సమయం నుండి FSL కు చేరుకునే వరకు నమూనా ప్యాకెట్ల సురక్షితమైన అదుపునకు సంబంధించి కోర్టును సంతృప్తి పరచడానికి అవసరమైన అనుభంద సాక్ష్యాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైందని అనివార్యమైన అనుమానమునకు దారితీస్తుంది. ముఖ్యంగా, సేకరించిన మూడు నమూనాలలో ఒకదాన్ని జప్తు అధికారి నిందితులకు అప్పగించడం ద్వారా మూడు నమూనాలను SFL కు పంపే అవకాశం నిరాకరించబడింది. అందువల్ల, వాటి నమూనాలు రెండు మాత్రమే మిగిలి ఉండగా, మూడు నమూనాలు SFL కు చేరుకున్నాయి. ఈ వ్యత్యాసం ప్రాసిక్యూషన్ కేసును పూర్తిగా ఛిన్నాభిన్నం చేస్తుంది.

22. NDPS చట్టంలోని సెక్షన్ 52A కింద దర్యాప్తు అధికారి PW-5 ఒక జాబితాని తయారు చేయడానికి, అధికారపరిధి మేజిస్ట్రేట్ సమక్షంలో నమూనాలు సేకరించడానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ నేపథ్యంలో FSL నివేదిక (ఎగ్జిబిట్ P-11) చిత్తు కాగితం తప్ప మరేమీ కాదని, సాక్ష్యాధారాలతో చదవలేమని స్పష్టం చేశారు. నిందితులు A-3, A-4 లను ఘటనా స్థలంలో అరెస్టు చేయలేదు. సెక్షన్ 20 (b)(ii)(c) కింద ఉన్న నేరం గంజాయి ఉత్పత్తి, తయారీ, స్వాధీనం, అమ్మకం, కొనుగోలు, రవాణా, దిగుమతి లేదా ఎగుమతులకు సంబంధించినది. నిందితులు A-3, A-4 లు గంజాయిని కలిగి ఉన్నట్లు ప్రాసిక్యూషన్ యొక్క కేసు కాదు. ప్రాసిక్యూషన్ యొక్క అత్యున్నత కేసు కూడా ఆమోదయోగ్యమైన లేదా స్పష్టమైన సాక్ష్యాలతో నిరూపించబడలేదు, ఆ ఇద్దరు నిందితులు A-1 మరియు A-2 లతో గంజాయి అమ్మకం/కొనుగోలుకు కుట్ర పన్నారు. ఆ ఇద్దరు నిందితులపై ప్రాసిక్యూషన్ కేసు మొత్తం A-1, A-2 విచారణ గమనికల(నోట్స్) ఆధారంగానే జరిగింది. ఒక పోలీసు అధికారి నమోదు చేసిన నిందితుడి ఒప్పుకోలు సాక్ష్యంలో ఆమోదయోగ్యం కాదు, ఎందుకంటే అది సాక్ష్యాధార చట్టం సెక్షన్ 25 ద్వారా కొట్టివేయబడతుంది. విచారణ న్యాయస్థానం లేదా హైకోర్టు ప్రాసిక్యూషన్ కేసులో ఈ ప్రాణాంతకమైన లోపాన్ని ధృవీకరించలేదు మరియు A-3 మరియు A-4 లను నేరస్థులుగా నిర్ధారించడానికి కేసు రికార్డులో కనీస ఆధారాలు లేకుండా పూర్తిగా యాంత్రిక పద్ధతిలో దోషులుగా నిర్ధారించుటకు ముందుకుసాగాయి.

24. పైన పేర్కొన్న చర్చ ఫలితంగా, నిందితులపై అభియోగాలను నిరూపించడంలో ప్రాసిక్యూషన్ ఘోరంగా విఫలమైందని మేము గట్టిగా అభిప్రాయపడుతున్నాము. పోలీసు సాక్షుల సాక్ష్యాధారాలు

వైరుధ్యాలతో నిండి ఉన్నాయి మరియు పూర్తిగా నమ్మదగనిది. విచారణ కోర్టు నమోదు చేసిన మరియు హైకోర్టు ధృవీకరించిన విధంగా నిందితులను దోషులుగా నిర్ధారించడం రికార్డు పరంగా చట్టవిరుద్ధం మరియు అత్యధిక స్థాయిలో అవకతవకలకు గురవుతుంది.

25. ఫలితంగా, NDPS చట్టంలోని సెక్షన్ 20(b)(ii)(c) తో పాటు చదవబడిన సెక్షన్ 8(c) కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న అప్పీలుదారులకు శిక్ష విధిస్తూ విచారణ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధృవీకరిస్తూ నవంబర్ 10, 2022 తేదీన హైకోర్టు ఇచ్చిన తీర్పును, దీని ద్వారా రద్దు చేయబడింది మరియు త్రోసిపుచ్చబడినది.

26. తదనుగుణంగా అప్పీళ్లు అనుమతించబడ్డాయి.

27. పెండింగ్లో ఉన్న దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి పరిష్కరించబడ్డాయి.

..........న్యాయమూర్తి, (B. R. గవాయ్)

.........న్యాయమూర్తి, (సందీప్ మెహతా)

న్యూ ఢిల్లీ;

మార్చి 01, 2024